ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందిస్తున్న దావ వసంత

జగిత్యాల, జూలై 28 : పేద కుటుంబానికి జిల్లా మున్నూరుకాపు సంఘం సభ్యులతో కలిసి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత రూ.21 వేల ఆర్థిక సాయం అందజేశారు. జగిత్యాల పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పడాల రాజేశ్ మరణించగా భార్య నితీష, ఇద్దరి పిల్లలకు జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సాయ మందించారు. ఇక్కడ మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, కోలగాని మధుసూదన్, శీలం ప్రవీణ్, దావ సురేశ్, చీటీ లక్ష్మీనారాయణ, తీగల సూర్యప్రసాద్, నీలి ప్రతాప్, ములాసపు రాజన్న, అత్తినేని శ్రీనివాస్, పడాల తిరుపతి, కూర గాయల వెంకటి, కొలగాని అంజన్న, గుగ్గిలపు వెంకటి, దండే భూమేశ్, దండే రమేశ్, దండే వెంకటి, మున్నూరుకాపు కుల బాంధవులున్నారు.

సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

ప్రశంసా పత్రాలను అందిస్తున్న తిరుమల్ రావు

జగిత్యాల, జూలై 28 : విద్యుత్ సిబ్బంది ఉత్సాహంగా పనిచేసి విద్యుత్ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా నోడల్ అధికారి తిరుమలరావు, జిల్లా విద్యుత్ శాఖాధికారి సత్యనారాయణ సూచించారు. ఎన్‌పీడీసీఎల్ సంస్థ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అధికారులకు వారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ కంపెనీ పరిధిలో వినియోగదారులకు ఉత్తమ సేవలందిస్తూ, కంపెనీ నిర్దేశించిన టార్గెట్లను, పూర్తి చేసి, విశేష సేవలందిచిన అధికారులు, ఆఫీస్ సి బ్బందికి అభినందనలు తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఉత్తమ అధికారులుగా, ఉత్తమ ర్యాంక్ బెస్ట్ ఇంప్రూవర్‌గా మెట్‌పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్, బెస్ట్ పెర్ఫార్మర్లుగా కోరుట్ల రూరల్ ఏడీఈ బీ రఘుపతి, ఏడీఈ, రాయికల్ ఏఈ అర్జున్, మేడిపల్లి విశ్వతేజ, కథలాపూర్ ఏఈ జమీల్ పాషాలు ప్రశంసా పత్రాలు అందకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్‌నేమ్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న అన్‌నేమ్డ్ కార్మికులు

జగిత్యాల, జూలై 28 : ఆర్టిజన్లుగా గుర్తించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అన్‌నేమ్డ్ కార్మికులు ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ పరిధిలో అన్‌నేమ్డ్ కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న, ఐటీఐ అర్హత కలిగి ఉన్న 1,553 మంది కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, తెలంగాణలోని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబా ద్, ఖమ్మం జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 2013 లో ఐటీఐ అర్హత కలిగి ఉండి, విద్యుత్ స్తంభం ఎక్కే సామర్థ్యం ఉ న్న కార్మికులు 1607 మందిని అన్‌నేమ్డ్ కార్మికులుగా నియమించారు. అనంతర కాలంలో అందులో కొందరు విధి నిర్వహణలో మరణించినప్పటికీ ఇంకా టీఎస్ ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 1,553 మంది అన్‌నేమ్డ్ విభాగం కింద కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. వీరిని అర్టిజియన్లుగా గుర్తించాలన్నారు. ఈమేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు లేఖ రాశారు. ఇక్కడ అన్‌నేమ్డ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

సారంగాపూర్, జూలై 28 : బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కందుల తిరుపతి (35) సౌదీలో అదృశ్యమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం బీర్‌పూర్ వెళ్లి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడమాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, నాయకులు గుడిసె జితేందర్ యాదవ్,చెరుపూరి సుభాష్,రిక్కల ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

పెగడపల్లి, జూలై 28: ఉపాధ్యాయుడిగా రమేశ్‌రావు విద్యార్థులకు చేసిన సేవలు మరువ లేనివని పలువురు కొనియాడారు. పెగడపల్లి మండలం రాజరాంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్నేని రమేశ్‌రావు ఉద్యోగ విరమణ పొందగా, ఆదివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇక్కడ సంఘ నాయకులు బోయిన్‌పల్లి ఆనందరావు, నరహరి లక్ష్మారెడ్డి, మునీందర్, ప్రశాంత్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

జైహనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యుల దాతృత్వం

కోరుట్ల, జూలై 28: పట్టణానికి చెందిన జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కోరుట్ల యువకుడు ఇందూరి నర్సింహాచారి ఇటీవల మృతి చెందగా, కుటుంబానికి తలా కొత పోగు చేసి రూ.50 వేలు సేకరించారు. నర్సింహాచారి సోదరి పేరిట బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను కుటుంబసభ్యులకు అందించారు. నిత్యావసర సరుకులు అందించారు. ఇక్కడ సమితి సభ్యులు గజం శంకర్, జంగం అనిల్, బాలె మహేశ్, మూడపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

గోరింటాకు సంబురాలు

ధర్మపురి, జూలై 28 : ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా ధర్మపురిలో కనక మహాలక్ష్మి కిట్టీపార్టీ ఆధ్వర్యంలో మహిళలు ఆదివారం గోరింటాకు సంబురాలు జరుపుకున్నారు. మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని సందడి చేశారు. అంతకుముందు గౌరీ దేవికి పూజలు చేశారు. ఇక్కడ కనకమహాలక్ష్మి కిట్టీ పార్టీ మహిళలు ఇనుగంటి నిర్మల, ఇనుగంటి రమ, రాధిక, చాడ రమ, జయ, రమ, శ్రీలత, సరిత, సోనాలి, భాగ్యలక్ష్మి, రాధిక, సంతోషి, సరళ, స్వప్న తదితరులున్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

తిరుమలేశ్ (ఫైల్)

కథలాపూర్, జూలై 28 : సిరికొండ గ్రామ యువకుడు మద్దినేని తిరుమలేశ్ (19) ప్రేమించిన యువతితో పెళ్లి కాదని గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, తిరుమలేశ్ ఓ యువతిని ప్రేమించాడు. ఇరువురు పెళ్లి చేసుకుందామంటే అడ్డంకులు ఎదురవుతున్నాయని తిరుమలేశ్ ఈనెల 26న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. తిరుమలేశ్ కోసం కుటుంబసభ్యులు రెండు రోజులు వెతికినా ఆచూకీ దొరకలేదు. ఆదివారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో తిరుమలేశ్ శవమై కనిపించాడు. తిరుమలేశ్ మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల దవాఖానకు పోలీసులు తరలించారు. తిరుమలేశ్ తల్లి గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

మారుతీనగర్ : సమ్మేళనంలో గురుకుల పాఠశాల పదోతరగతి పూర్వ విద్యార్థులు

కోరుట్ల : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా ఆత్మీయ సమ్మేళనాలు

మారుతీనగర్, జూలై 28: మెట్‌పల్లి పట్టణంలోని శ్రీశ్రీనివాస్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 2002-03 సంవత్సరం పదోతరగతి విద్యార్థులు ఓ ఫంక్షన్ హాల్‌లో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులను శాలువాలతో సత్కరించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు గన్నారపు నరేశ్, సంజీవ్, అనిల్, మహేందర్, భార్గవి, సుమలత, శిరీష, నవిత ఉన్నారు.

కోరుట్ల, జూలై 28: పట్టణంలోని సీఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం సిద్దార్థ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు. యోగక్షేమాలు తెలుసుకుని సహపంక్తి భోజనం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, మధు, రాజు, రమేశ్, పూర్వ విద్యార్థులున్నారు.

జగిత్యాల: పూర్వ పోలీస్ మిత్రులు

35 ఏళ్ల తర్వాత కలుసుకున్న పోలీస్ మిత్రులు

జగిత్యాల, జూలై 28 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1989వ సంవత్సర పోలీస్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్లో ఉత్సాహంగా సాగింది. జగిత్యాల జిల్లా 1989 పోలీస్ బ్యాచ్‌లోని డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వర్తించిన ఏఎస్ఐ రాజేషుని శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్, కోరుట్ల ఎస్సీ హెడ్ కానిస్టేబుల్ రషీద్, గొల్లపల్లి ఎస్సీ హెడ్ కానిస్టేబుల్ బోయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఉన్నతాధికారులుగా పదోన్నతులు పొందిన అదే బ్యాచ్‌కు చెందిన జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, జగిత్యాల ఎస్ఐ సుధీర్ రావు, ఏఎస్ఐలు అంజయ్య, కరుణాకర్, కమటం మల్లయ్యతోసహా పలువురిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో 1989 బ్యాచ్ పోలీస్ మిత్రులు దాదాపు 50 మంది పాల్గొన్నారు.

జగిత్యాల: బోనాల వేడుకల్లో పాల్గొన్న భక్తులు

కోరుట్ల: దర్శనానికి బారులు తీరిన భక్తులు

వైభవంగా బోనాల వేడుకలు

జగిత్యాల, జూలై 28 : జిల్లా కేంద్రంలోని అచ్చుబండ, చిలుకవాడ, మోతె చెరువు సమీపాన వెలిసిన వరాల పోచమ్మ తల్లి బోనాల వేడుకను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి సందర్శించుకున్నారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ, చివరి ఆదివారం ప్రజలందరూ ఉత్సాహంతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు పులి శేఖర్, ముఖేష్ ఖన్నా, రాజేశ్ ఖన్నా, నరేశ్,సందీప్, సన్నీ,చారి,మహేశ్ ఉన్నారు.

కోరుట్ల, జూలై 28 : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణ వాసులు మహాలక్ష్మీ, పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవార్లకు బెల్లం, పరమాన్నం, పుట్నాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.

వాతావరణ మార్పులతో అప్రమత్తంగా ఉండాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, జూలై 28 : వాతావరణ మార్పులతో అధికారులు, కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆయా శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుట్ల సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ, రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలని, వైద్య, మున్సిపల్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్, జూలై 28 : గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగాం అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఒక డెంగ్యూ కేసు నమోదు కావడంతో వారి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇక్కడ వైద్య సిబ్బంది తదితరులున్నారు.

వాట్సాప్ సభ్యుల ఆర్థిక సాయం

పెగడపల్లి, జూలై 28: రాములపల్లి గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆదివారం గ్రామ పేద కుటుంబానికి చెందిన కార్ణాతపు మల్లేశంకు రూ.21,850 ఆర్థిక సాయం అందజేశారు. మల్లేశం ప్రమాదవశాత్తు పడిపోయి కాలు విరుగగా, వైద్య ఖర్చుల నిమిత్తం వాట్సాప్ గ్రూపు సభ్యులు సాయం అందించారు. ఇక్కడ గ్రూప్ అడ్మిన్ దీకొండ మహేందర్, మాజీ విండో చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ కడారి సుప్రియ-తిరుపతి, గ్రూపు సభ్యులు పత్తెం మల్లేశం, శ్రీనివాస్, మల్లేశం, చంద్రయ్య, మురళి, రాధవ్వ, మొండయ్య, జోగవ్వ తదితరులున్నారు.

గంగపుత్రుల వనభోజనాలు

మెట్‌పల్లి రూరల్, జూలై 28: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వనభోజనాల సందడి నెలకొంది. ప్రతి ఏటా ఆషాఢమాసంలో వనభోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా వెల్లుల్లలో వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మనగర్ తదితర గ్రామాల్లో గంగపుత్రులు గొల్లెన్లతో డప్పుచప్పుళ్ల మధ్య శివారులోని పోచమ్మ ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో వనభోజనాలు చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల (మల్యాల), జూలై 28 : మల్యాల మండల కేంద్రానికి చెందిన బెక్కం లక్ష్మి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కాగా, పది రోజుల కింద లక్ష్మి కుమారుడు పెద్దపులి వేషం వేసి గుండెపోటుతో మరణించాడు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, వంశీ, తిరుపతి, ఎండీ ఇమామ్, ప్రతాప్, హరినాథ్, ప్రశాంత్, సాయి, బాబులున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

జగిత్యాల రూరల్, జూలై 28 : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర పిలుపు మేరకు ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని, రూ.25 వేల పింఛన్ ఇవ్వాలని, బస్‌పాస్‌లు ఇవ్వాలని, కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్, నాయకులు రాజు, శంకరర్, గంగారెడ్డి, ప్రేమ్ కుమార్, గంగస్వామి, శేఖర్, రమణ, తదితరులున్నారు.

రైతాంగాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిందే సీఎం రేవంత్

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి

కథలాపూర్, జూలై 28 : వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విషయంలో తెలంగాణ రైతాంగాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిందే సీఎం రేవంత్‌రెడ్డి అని, రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి మండిపడ్డారు. ఆదివారం కథలాపూర్ మండలం భూషణరావుపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మోటర్లకు స్మార్ట్‌మీటర్లు బిగిస్తే వినియోగదారులకు గుదిబండగా మారుతుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే చెప్పారన్నారు. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ఇప్పుడు బయట పడిందన్నారు. రూ.30 వేల కోట్లు అప్పు తీసుకోవడానికి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్‌రెడ్డి స్మార్ట్ మీటర్ల కోసం ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాలని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోలేదని, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కథలాపూర్, జూలై 28 : కథలాపూర్ మండలం దుంపేట మాజీ ఉపసర్పంచ్ ఆకుల స్వామి, మండల కేంద్రంలోని బావు జలేందర్‌గౌడ్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆదివారం వేర్వేరుగా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కల్లెడ శంకర్, ఎండీ రఫీ, జెల్ల వేణుగోపాల్ యాదవ్, బద్దం మహేందర్ రెడ్డి, సుర్నేని వినోద్‌రావు, గంగారెడ్డి, శ్రీనివాస్, భూమారెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

బాధిత విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థి హర్ష వర్ధన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, జూలై 28: పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో నిద్రిస్తుండగా, అస్వస్థతకు గురైన ఇరువురు విద్యార్థులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థులు ఆడెపు గణేశ్, రాపర్తి హర్షవర్ధన్‌ను కలిసి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అలాగే వైద్యులతో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే గురుకుల పాఠశాలను సందర్శించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామనని వారి తల్లిదండ్రులకు తెలిపారు. కాగా ఆరపేటకు చెందిన రాజారపు గణాధిత్య మృతి బాధాకరమని పేర్కొన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా వెంకటరమణ

పెగడపల్లి, జూలై 28: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామ పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎలగొండ వెంకటరమణ ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలోని సంఘ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో వెంకటరమణ 110 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. అలాగే ఉపాధ్యక్షుడిగా తాటిపాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మ సత్తయ్య, కోశాధికారిగా నల్ల మహేశ్, కార్యదర్శిగా పెంట గంగాధర్, సంయుక్త కార్యదర్శిగా కోమాకుల రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు గాజుల గంగమల్లేశం, సంఘ నాయకులు గాజుల నర్సయ్య, భోగ గంగాధర్, బద్రి తదితరులున్నారు.

కోశాధికారి ఎన్నికకు ఓటింగ్

కొడిమ్యాల, జూలై 28: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘ కోశాధికారి పదవికి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మచ్చ రాజు కుమార్, వేముల యశ్వంత్ పోటీలో నిలువగా ఓటింగ్ నిర్వహించారు. మొత్తం ఓట్లు 342 పోలవగా మచ్చరాజుకు 197, యశ్వంత్‌కు 140 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఐదు చెల్లని ఓట్లు వచ్చినట్లు తెలిపారు. 57ఓట్ల మెజార్టీతో మచ్చరాజు గెలుపొందినట్లు చెప్పారు. ఇటీవలే సంఘ అధ్యక్షులుగా అంకం రాజేశం, ప్రధాన కార్యదర్శిగా కైలాసుని సత్యనారాయణను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ ఎన్నికల నిర్వాహకులు అంకం గోపి, ఏనుగు ఆదిరెడ్డి, బొమ్మ సురేశ్, సంఘ సభ్యులు బొమ్మకంటి ఈశ్వర్, అంకం దశరథం, రవీందర్ ఉన్నారు.

హాస్టళ్లను సందర్శించిన అధికారులు

మెట్‌పల్లి : విద్యార్థులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి

మెట్‌పల్లి, జూలై 28: పట్టణంలోని కోర్టు సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. మూడు రోజులకు ఒక్కసారైనా హాస్టల్‌ను తనిఖీచేసి సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు సూచించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ విష్ణు, డీఈ నాగేశ్వరరావు, అధికారులు ముజీబ్, నరసయ్య, అశోక్, నిజాం, నరేశ్, సిబ్బంది ఉన్నారు.

మేడిపల్లి, జూలై 28 :మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూ ల్, జూనియర్ కళాశాలను అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని బాలురు, బాలికల స్కూళ్లను, హాస్టల్‌లోని వసతులు, మరుగుదొడ్లు, ఆవరణను పరిశీలించా రు. ఆయన వెంట ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో నీరజ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులున్నారు.

రాయికల్, జూలై 28 : బీసీ, ఎస్సీ, ఎస్టీ, గురుకుల పాఠశాలతోపాటు కుప్పమడుగు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో చిరంజీవి తనిఖీ చేశారు. గురుకులాల్లో, కేజీబీవీలో విద్యార్థుల, సిబ్బంది వివరాలను పరిశీలించారు. బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో గురుకులాల్లో పారిశుధ్య పనులు చేశారు.

సారంగాపూర్, జూలై 28 : ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో లచ్చాలు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల, ఎస్సీ హాస్టల్, బీర్‌పూర్ మండలంలోని మంగెళ గ్రామంలోని గొండుగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో లచ్చాలు ఆదివారం తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీవో శశికుమార్, ఉపాధ్యాయులు, కార్యదర్శులున్నారు.

సారంగాపూర్, జూలై 28 : మండలంలోని చిత్రవేణి గూడెం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీవో రామకృష్ణరాజు తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాల గదులు, వంటశాల, సరుకులు వాటి ఎక్స్‌పైర్ డేట్, రికార్డులు, పరిసరాలు, బాత్ రూంలు, విద్యార్థుల డైనింగ్ హాల్, బెడ్స్, భోజనం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇక్కడ వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

కోరుట్ల, జూలై 28: పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాలను కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ తిరుపతి తనిఖీ చేశారు. కల్లూరు రోడ్డులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్, అల్లమయ్య గుట్టలోని సోషల్ వెల్ఫేర్ అగ్రికల్చర్ ఉమెన్స్ కాలేజ్, మెట్‌పల్లి రోడ్డులోని పీవీ నర్సింహారావు వెటర్నరీ కళాశాల వసతి గృహం, జగిత్యాల రోడ్డులో ఉన్న పాలిట